# అద్దం

-కన్నోజు మనోహరాచారి

పొద్దున్నే అద్దంలోకి చూడాలంటే భయంగా అనిపిస్తోంది. నా ముఖంలో నాకే రోజురోజుకి మార్పులు కనిపిస్తున్నాయి.

ఒకరోజు ముఖం పీక్కుపోయినట్టుగా- మరోరోజు ముఖం బాగా ఉబ్బినట్టుగా.. ఆ తరువాత రోజు ముఖంలో ఏవో రంగులు వున్నట్టుగా..

ఎందుకిలా జరుగుతోంది?

అర్థం కాలేదు.

ఈ ముఖంతో ఆఫీసులో పనిచేయాలంటే ఏదో అనీజీగా అనిపిస్తోంది.

మరెలా...

ఎందుకిలా అవుతున్నాను నేను...?

## అన్వేషణ

ఈ చిన్న హృదయాన / అనంత వేదనాగ్ని!
జలధి గర్భాన దాగిన / బడబాగ్ని పోలి!
ఎలా చెప్పను నేస్తం! / కోలు పోయితి సమస్తం!
గుండె నిండుగ నిలిచి / గొంతు దాటగరాని
భావవీచికలకొక / రూపమ్ము సూచించి
ఆత్మీయత చిలికిన / స్నేహమే చేయి జారెను.
ఎలా చెప్పను నేస్తం! / శూన్యమైనది మస్తకం!
శిలాసదృశ హృదయంపై ఏ
ఉలి సలిపిన నాట్య రవళి
పూయించిన పుష్పాలను
పులకించిన భావాలను
ఏమని చెప్పను నేస్తం! ఇది
ఆమని చెదరిన హృదయం!
తారకల నందుకునే
తలపులు నావి! నీ చెలిమితో
ఆకాశం అందుకునే
ఆశయం నాది!
నీ స్నేహ చందనం
నాకు ప్రాణస్పందనం!
నే చేయు అక్షరాన్వేషణం
నీకై రాగ నీరాజనం!

-వల్లూరిపల్లి లక్ష్మి

ఎందుకు నా ముఖంలో ఇలా రంగులు మారుతున్నాయి..?

నా ముఖం ఆకారం మారుతోంది...

నిజంగానే ఆకారం మారుతోందా...?

నాకేమైనా జబ్బా...?

ఛ..! అలాంటిది ఏమీ లేదు. నాకే దురలవాట్లు లేవు. మరెందుకిలా...?

మరోసారి అద్దంలో చూసుకున్నాను.

నా నవ్వు ముఖం మాయమైపోయింది.

అందమైన నా పెదాలు బండ పెదాలుగా మారిపోయాయి.

ముఖంలో మడతలు క్వశ్చన్ మార్కులాగా కనబడుతున్నాయి

అయ్యో.. ఏమైంది నాకు...?

చిరాకు.. చిరాకు.. చిరాకు...

నిజంగానే చిరాకు పడుతున్నాను గదూ...

ఇంట్లో అందరిమీద అరుస్తున్నాను. దాదాపు కరిచినంతగా పనిచేస్తున్నాను. ఎందుకిలా అవుతున్నాను నేను...!

మొన్ననేగదా రెండో కొడుక్కి ఇంజనీరింగ్ సీటుకని ఏభై వేలు కట్టాను.

ఓహో.. అమ్మాయి పెళ్లి చేయాలిగదూ...!

రోజూ భార్య ఒకటే పోరు.

నిన్న రాత్రి ఏకంగా నిలదీసి మరీ అడిగింది అమ్మాయి పెళ్లి ఈ సంవత్సరం తప్పకుండా చేయాల్సిందేనని.

ఒకటి రెండు సంబంధాలు చూశాం గదా...

ఎవరూ సమాధానం చెప్పరు!

నల్లగా వుందని ఒకరు.. పొట్టిగా వుందని మరొకరు.. కట్నం ఎక్కువగా ఇచ్చే స్తోమత లేదని కొందరు...

వాటీజ్ దిస్ నాన్సెన్స్...

అమ్మాయి పెళ్లి చేయాలంటే సాటి మధ్యతరగతి వాడు కూడా అర్థం చేసుకోడు. వాడి కొడుకు పెద్ద ఎసెట్ వాడికి. అందినంత కట్నం గుంజాలని చూసేవాడే.

పెళ్లి కాబోయే అమ్మాయంటే తల్లిదండ్రులకు తప్ప

అందరికీ అలుసే...

ఫోంచేసి పడుకునే ముందు మరోసారి అద్దంలో చూసుకున్నాను.

ఏదో పోగొట్టుకున్న వాడిలా వుంది ఫేసు.

ఆందోళన ముఖంలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

నవ్వుతూ ఫోజిచ్చి చూసుకున్నాను.

నా నవ్వు వెకిలి నవ్వని అద్దం చెబుతోంది.

రేప్పొద్దున బంధువులొస్తున్నారు.

చాలాకాలం తర్వాత తోడల్లుడు తన కుటుంబంతో సహా వస్తున్నాడు.

వారిని బాగా చూసుకోవాలి.

మర్యాదలో ఏమీ లోపం వుండకూడదు. అలా వుంటే ముఖ్యంగా తన భార్యే మొదటగా ముఖం మాడ్చుకుంటుంది.

చేపల పులుసు.. మటన్ కర్రీ.. చికెన్ కర్రీ.. ఆపైన మందు...

ఖరీదైన మద్యం కావాలంటాడు తన తోడల్లుడు.

ఇంకా- సిటీలో తిరగడానికి కారు అద్దెకు తీసుకోవాలి. వెరసి వారుండే కొద్దిరోజుల ఖర్చు సుమారు అయిదారువేలు. మొన్ననే చికెన్ గున్యా వ్యాధి ఇంట్లో అందరినీ పలకరించి వెళ్లేసరికి సుమారు పదివేల ఖర్చు.

సంసారం.. సంసారం.. కూనిరాగం వస్తోంది.

చిన్ననాటి ఆటలు.. పాటలు...

ఊరికి దూరంగా సెలయేటి పక్కనే బడి.

బడి టైం అయిన తర్వాత సెలయేట్లో ఆడుకుని, అమ్మ పెట్టిన కమ్మని భోజనం చేసి వెన్నెల వెలుగులో మంచంపై పడుకుంటే ఆప్యాయతతో అమ్మ నాన్నలు తన తలపై చేయివేసి నిమిరిన రోజులు..

ఆ పాల బుగ్గల నవ్వు ఏమైపోయింది.

'వీడెప్పుడూ నవ్వుతూనే వుంటాడు..' అంటూ టీచర్లు మెచ్చుకోవడం తనకింకా గుర్తు.

మరి ఆ నవ్వు ముఖం ఏదీ..?

పెళ్లి.. పిల్లలు.. వారి ఆలనా.. పాలనా.. బాధ్యతలు.. బరువులు.. ముఖంలోని రంగులు క్రమక్రమంగా మారిపోతుంటాయి. హృదయాంతరంలో నుంచి వచ్చే ఆలోచనలకు ప్రతిరూపంగా ముఖంలోని కళలు కూడా మారిపోతుంటాయా..?

అద్దంలో చూసుకుంటే అన్నీ మనకు అద్దమే చెబుతుంది. అద్దానికి అబద్ధం రాదు.

■

# ఆశాగర్భం

పురుడు పోసుకుంటానని నిరుడు సంతోషించాను
నేను నింపుకున్న ఆశయాల ఊపిరికి వ్యతిరేకంగా
నా గర్భంలో పెరుగుతున్న శిశువు కలుషిత సమాజ దర్పణం వల్ల
కార్పణ్యం పెంచుకుంటున్నాడని తెలిసింది.
వాని మెదడు హింసాభావాలతో వేడెక్కిందని గ్రహించాను
నా గర్భం నుండి బయటికొచ్చి సామాజిక గర్భంలో ప్రవేశించి
సౌజన్యం మృగ్యం చేస్తాడని ఇప్పుడిప్పుడే తెల్సుకో గల్గుతున్నాను
తీవ్రవాదం పేరుతో తీరు తీరుల హింసా ప్రవృత్తిని ప్రకోపింపజేస్తాడని గ్రహిస్తున్నాను.
యుద్ధం చేయకుండానే సస్యాల్ని సమరాంగణంగా మారుస్తూ
ప్రచ్ఛన్న శతృత్వాల్ని వ్యావృతం చేస్తాడని పరితపిస్తున్నాను
అయినా ఏం చేయను?? నిస్సహాయురాలిని
ఒకనాడు శాంతి కపోతాన్నెగరేశాను
ఒకప్పుడు శాంతి ప్రవచనాలు వచించాను
శాంతి యాత్రలూ చేశాను - శాంతి పాత్రలూ పోషించాను
అనాదిగా కరుణా తరంగాలు పెనవేసుకున్న సహనాన్ని నేను
భూమిదీ నాదీ ఒకే వారసత్వం సహనం
గర్భాన్ని మృగ్యం చేసుకునే హింసా ప్రవృత్తి నాలో లేదు
శాంతి కోరే నా హృదయం సామరస్య వీచికల్ని
నా గర్భంలో అణువణువునా నింపింది
నేను జన్మనిచ్చాక వాడు మారగలడేమోనన్న
చిన్న ఆశతో కొండంత ధైర్యంతో నూత్న భావాలు చిగురింపచేసి
నా గర్భాన్ని కంటిపాపలా చూసుకుంటున్నాను
రూపానికి రూపమిస్తూ ప్రాణానికి ప్రాణం పోస్తున్నాను
అందుకే నాది ఆశాగర్భం.

**-శేషం సుప్రసన్నాచార్యులు**